# అందుబాటులోకి అత్యవసర ప్రాణవాయు పరికరం

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే:** హృద్రోగం, ఆస్తమా తదితర సమస్యలను ఎదుర్కొంటున్న వారికి తక్షణమే ఆక్సిజన్‌ను అందించేందుకు నగరానికి చెందిన మెడిక్విప్ హెల్త్‌కేర్ సంస్థ ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లను అందుబాటులోకి తీసుకు వచ్చింది. మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో సంస్థ సహ వ్యవస్థాపకులు సుహాస్ సుధాకరన్, అంకుర్ గార్గ్ విలేకరులతో మాట్లాడారు. పర్యావరణంలోని మాలిన్యంతో దేశంలోని 16నగరాల్లో పరిస్థితి ఇప్పటికే ప్రమాద స్థాయిని దాటి పోయిందని చెప్పారు. వైద్యశాలలు, ఇళ్లలో అత్యవసర సందర్భాల్లో ఆక్సిజన్ కొరతను అధిగమించేందుకు ఈ ఉపకరణాలు సహకరిస్తాయని వివరించారు. హృద్రోగులు రాత్రిళ్ల శ్వాసించేందుకు ఇబ్బందుల్ని ఎదుర్కొంటారని, ఆ సమయంలో ఈ ఉపకరణం అందించే ఆక్సిజన్‌ను మాస్కు సహకారంతో తీసుకుని, ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.



తమ ఉత్పత్తులతో సంస్థ ప్రతినిధులు